విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతదేహానికి నివాళులర్పించిన కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర ఏలూరు: రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన శాసన మండలి సభ్యులు షేక్ సాబ్జి భౌతిక కాయానికి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నివాళి అర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ సాబ్జీ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.స్థానిక ఇండోర్ స్టేడియంలో ఆదివారం దివంగత షేక్ సాబ్జి భౌతిక కాయంపై పుష్పగుచ్చాలు వుంచి జిల్లా ఎస్ పి డి.మేరీ ప్రశాంతి,జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖజావలి, ఏలూరు తహాశీల్దార్ బి.సోమశేఖర్ తదితరులు నివాళులర్పించారు.

మృతుల కుటుంబాలకు టీడీపీ నేతల ఆర్థిక సహాయం

విశాలాంధ్ర, ముదినేపల్లి : ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడిన వారి కుటుంబాలను టిడిపి నాయకులు పరా మర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ముదినేపల్లి మండలం విశ్వనాద్రిపాలెంకు చెందిన పరసా మాత నాగబాబు, అనూష కుటుంబ సభ్యులను కైకలూరు నియోజకవర్గం టిడిపి నాయకులు బికేఎం చారిటబుల్ ట్రస్ట్ నుండి బికేఎం నాని, జడ్పిటిసి మాజీ సభ్యురాలు విజయలక్ష్మి పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలం ప్రధాన కార్యదర్శి బొంగు రవికుమార్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దావు నాగరాజు, పరసా ఏడుకొండలు, నున్న సుబ్రహ్మణ్యం, నాగేశ్వరరావు, రాంబాబు, దాసరి శ్రీను, వెంకన్న, నాంచారయ్య, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

ఇప్టా శాంతి పాద యాత్రను జయప్రదం చేయండి

- ఏపీ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్

విశాలాంధ్ర -భీమవరం: ప్రతి ఒక్కరిలో దేశ సమైక్యత, ప్రగతిశీల భావాలు, శాంతి, కరుణ పెంపొందించడానికి రాష్ట్రంలో ఈ నెల 19, 20వ తేదీల్లో ఇప్టా అధ్వర్యంలో జరిగే శాంతి పాద యాత్రను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సీతారాంప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం భీమవరంలో పాద యాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తేవడానికి ఇప్టా జాతీయ స్థాయి పిలుపులో భాగంగా గుంటూరు నుండి విజయవాడ వరకు పలు కళా రూపాలతో శాంతి పాద యాత్ర జరుగుతుందన్నారు. వేమన, అన్నమయ్య, గుర్రం జాషువా, శ్రీశ్రీ, మహాత్మా పూలే, గాంధీ, అంబేద్కర్, మఖ్దుంమొహిద్దీన్, శివయ్య, గరికపాటి రాజారావు, గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయుల ఆశయాలను, ప్రగతిశీల భావాలను, పాద యాత్రలి కళారూపాల్లో ప్రదర్శిస్తారని సీతారాంప్రసాద్ అన్నారు. పాద యాత్రలో కవులు, రచయితలు, కళాకారులు, కళాభిమానులు పెద్ద పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో చెరుకువాడ రంగసాయి, ఉండవల్లి రమేష్ నాయుడు, తిరుమాని కామేశ్వరరావు, జవ్వాది దాశరథి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆరవ రోజుకు అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర నూజివీడు టౌన్: అంగన్వాడి న్యాయమైన సమస్యల పరిష్కారానికి నూజివీడులో ఆరవ రోజు సబ్ కలెక్టర్ కార్యాలయం ప్రక్కన నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి చాట్ల పుల్లారావు,సిఐటియు జిల్లా కార్యదర్శి జి.రాజు, సంయుక్తంగా మాట్లాడుతూ ప్రభుత్వం అంగనవాడి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించే వరకు నిరంతరాయంగా సమ్మె కొనసాగుతుందన్నారు. అంగనవాడి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి, వాలంటీర్స్ సచివాలయ సిబ్బందిని అంగన్వాడి కేంద్రాలపై తలుపులు బద్దలు కొట్టడాన్ని, ప్రభుత్వ అంగన్వాడి కేంద్రాలను ప్రభుత్వమే పగలగొట్టడం వెంటనే ఆపాలన్నారు. సోమవారం నుండి మరింత ఉధృతం చేస్తామని, రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న అందరూ అంగనవాడీలతో సభ కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని, మంగళవారం వంట వార్పుచేస్తామని,, బుధవారం భిక్షాటన కార్యక్రమం ఉంటుందని, ఈ లోపే రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి రాష్ట్ర అన్ని సంఘాలతో మాట్లాడి పరిష్కరించాలని, వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న సెంటర్ అద్దెలు, 2017 టీ ఏ బిల్లులు, ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవు సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అంగన్వాడి నాయకులు రొంపిచర్ల క్రిస్టియనమ్మ, సిహెచ్,విజయదుర్గ, ఆర్, విజయలక్ష్మి,, సిఐటియు అంగనవాడి నాయకులు ఆదిలక్ష్మి వసుంధర, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

జీలుగుమిల్లి ఏపీయూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా బి.దుర్గా ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర, జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండలం ఏపీ యూడబ్ల్యూజే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం నాడు ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కోశాధికారి, జిల్లా కమిటీ మెంబర్ కోలా రాము అధ్యక్షతన జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా బొమ్మ రెడ్డి దుర్గాప్రసాద్ రెడ్డిని (విశాలాంధ్ర) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రెస్ క్లబ్, ప్రజా సమస్యలపై కృషి చేస్తామన్నారు. నూతన కార్యవర్గానికి పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు ఉపాధ్యక్షులు క్రొవిడి నాగేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి జెట్టి రామకృష్ణ, సహాయ కార్యదర్శి పాముల ప్రసాద్, కోశాధికారి బలగాని సత్యనారాయణ, సభ్యులు ఊడ కృష్ణ ప్రసాద్, నక్క రవి, కొప్పుల కృష్ణమోహన్, సోదం పోసి రావు, తలారి సతీష్ ,ఉన్నారు.

చంద్ర రాజకుమారి ఆదర్శ మహిళా ఉద్యమ నేత

విశాలాంధ్ర ఏలూరు: తన పరిపూర్ణ జీవితాన్ని మహిళా సంక్షేమం, సాధికారిత కోసం పరితపించిన ఆదర్శ మహిళ ఉద్యమ నేత చంద్ర రాజ కుమారి అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) జిల్లా కార్యదర్శి మన్నవ యామిని అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు చంద్ర రాజకుమారి 5వ వర్ధంతి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సమితి ఆధ్వర్యంలో జరిగింది. చంద్ర రాజకుమార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వర్ధిల్లాలి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య, జోహార్ చంద్ర రాజకుమారి అంటూ నినాదాలు ఇచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న మన్నవ యామిని మాట్లాడుతూ చంద్ర రాజకుమారి నిష్కళంక కార్యకర్త, మధు స్వభావి అని కొనియాడారు. మహిళల జీవన విధానంలో మెరుగైన ఆర్థిక, సామాజిక, రాజకీయ, కుటుంబ గౌరవాన్ని పెంపొందించడానికి విశేష కృషి చేసిన మహనీయురాలన్నారు. అశ్లీల సినిమాలను, స్త్రీలను కించపరిచే సన్నివేశాలను ఎండగట్టడానికి మహిళలు ఆందోళనలు నిర్వహించే విధంగా తయారు చేసే వారిని తెలిపారు. మహిళా రంగ సమస్యలపై పార్టీ కార్యక్రమాల్లో నిరంతరం చురుకుగా పాల్గొనేవారన్నారు. విశ్రాంత జడ్జి అడబాల లక్ష్మి మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి శిక్షణ ఇప్పించి ఆర్థికంగా బలోపేతం కావడానికి నిరంతరం ఆలోచించి నటువంటి వ్యక్తిత్వం ఆమె సొంతం అన్నారు. ఎర్రజెండా ఉద్యమాల వెలుగులో మహిళా నేతగా ఎదిగిన చంద్ర రాజకుమారి నేటి మహిళలకు ఆదర్శనీయం అన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల మాట్లాడుతూ చంద్ర రాజకుమారి మహిళలలో ఉద్యమ స్ఫూర్తి నింపారాన్నారు. కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొండేటి బేబి మాట్లాడుతూ మహిళా సమస్యలపై నిరంతరం పోరాటాల కోసం మహిళలను చైతన్యవంతులు చేసేవారన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ చంద్ర రాజకుమారి ఉద్యమ కుటుం బంలో జన్మించారని సామాజిక, సమానత్వం సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే వారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి, మహిళా సమాఖ్య సభ్యులు, పాల్గొన్నారు.

22,23 తేదీల్లో విజయవాడలో ఎన్నికల నిర్వహణ అంశాలపై ప్రత్యేక సమీక్ష

విశాలాంధ్ర ఏలూరు: విజయవాడలో ఈనెల 22 ,23 తేదీల్లో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, జిల్లా ఎస్ పి లతో ఎలక్షన్ కమిషన్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఎన్నికల నిర్వహణ అంశాలపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ,ఎన్నికల నిర్వహణ కోసం ఏలూరు జిల్లా వివరాలను క్రోడీకరించి విజయవాడలో జరిగే సమీక్షా సమావేశంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కొరకు ముందస్తుగా ఆదివారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో ఇ ఆర్ వో లు, ఏ ఇ ఆర్ వో లు, తహసీల్దార్ల లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. జిల్లాలో అక్టోబరు 28 నుంచి ఈనెల 9వ తేదీ వరకు ఫారం-6,7,8 ద్వారా లక్షా 26 వేల 681 ధరఖాస్తులు రాగా ఇంతవరకు 99 వేల 826 పరిష్కరించడం జరిగిందని మరో 26 వేల 836 పరిష్కరించవలసివుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ,ఇ ఆర్ వో లైన సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్,ఆర్డీవోలు ఏ .అద్దయ్య జడ్పీ సీఈవో కే. సుబ్బారావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సత్యనారాయణ,బాబ్జి ,గీతాంజలి ఆయా నియోజకవర్గాల ఏ ఈ ఆర్ వో లు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

సీపీఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు

విశాలాంధ్ర కామవరపుకోట: ఈనెల 26న భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 98వ ఆవిర్భావ దినోత్సవం సిపిఐ గ్రామ శాఖలు ఘనంగా జరుపు కోవాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు సిపిఐ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం కోట ప్రభు స్వామి సిమెంట్ వర్క్స్ ఆఫీసులో సిపిఐ మండల కార్యవర్గ సమావేశం బొడ్డు సిద్దయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న టీవీఎస్ రాజు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో శాఖోప శాఖలుగా ఏర్పాటుచేసి వివిధ వర్గాల ప్రజల సమీకరించి బహుముఖ పోరాటాలు చేసి భూ సంస్కరణలు చట్టాన్ని తెచ్చి వేలాది ఎకరాల భూములను కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం పేదలకు పంచడం జరిగిందన్నారు. సిపిఐనాయకులు మీనుగుల దుర్గారావు, మండల కార్యవర్గ సభ్యులు చల మాల శ్రీనివాసరావు, జి సత్యనారాయణ, టి రాములమ్మ పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన కూనసాని

విశాలాంధ్ర - గణపవరం: జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను యువ గళం పాదయాత్ర నిర్వహిస్తున్న ఎలమంచిలి నియోజక వర్గంలో పాదయాత్రలో పాల్గొని మద్ద తుగా సంఘీభావం తెలిపిన గణప వరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన, గణపవరం మండల తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి అయినా కూనసాని నాగేశ్వరరావు శనివారం కలిసి సంఘీభావం తెలిపినట్లు ఆయన చెప్పారు.

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర ఏలూరు: అసంఘటిత రంగంలో పని చేస్తున్న జట్లు ముఠా కార్మికులకు, హమాలి వర్కర్స్‌కు కేంద్ర ప్రభుత్వం సమగ్ర చట్టం చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక మెయిన్ బజార్లో జలవాణి సెంటర్లో ఏఐటియుసి అనుబంధ జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు పుప్పాల కన్నబాబు అధ్యక్షతన జరిగింది. ఏఐటీయూసీ పతాకాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు మారిన వెంకట్రావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక,ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలం భిస్తున్నాయని వాటిని తిప్పికొట్టేందుకు ఏఐటీయూసీ నాయకత్వంలో కార్మిక వర్గం సమరశీల పోరా టాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఏలూరు నగర జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘం నిర్మాణ పరంగా అభివృద్ధి చెందడానికి సంఘ సభ్యులంతా ఐక్యంగా కృషి చేయాలని చైతన్య కోరారు. ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 103 సంవత్సరాల చరిత్ర కలిగిన ఏఐటియుసి భారతదేశ ఉద్యోగ,కార్మిక వర్గానికి అనేక చట్టాలను రాయితీలను సాధించి పెట్టిందన్నారు. 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం 4 కార్మిక కోడ్ లు మార్చి ఉద్యోగ కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందని వెంకటేశ్వరరావు విమర్శించారు. సభాధ్యక్షులు యూనియన్ అధ్యక్షులు కన్నబాబు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా జట్లు లాగుడుబండ్ల కార్మిక సంఘం నిర్వహించిన కార్యకలాపాలను వివరించారు. ఏఐటీయూసీ ఇచ్చే పిలుపులో జట్లు లాగుడు బండ్ల,కార్మిక సంఘం కార్యకర్తలు భాగస్వాములు కావాలని ఆయన కోరారు. సంఘం కోశాధికారి పెచ్చేటి శ్రీనివాస్ సంవత్సర కాలం పాటు సంఘం ఖర్చుపెట్టిన జమా ఖర్చుల రిపోర్టును జనరల్ బాడీ సమావేశంలో ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదించింది.ఈ సమావేశంలో ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు, ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భజంత్రీ శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు కడుపు కన్నయ్య, సంఘం కార్యదర్శి వంగలపూడి గంగరాజు, సంఘం సహాయ కార్యదర్శి ఎస్ సోమేశ్వరరావు, తదితరులు మాట్లాడారు. సమావేశంలో జట్లు లాగుడు బండ్ల కార్మిక సంఘం గొర్రెల అప్పారావు, పేచ్చేటి నూకరాజు, కాటంరెడ్డి భాస్కరరావు ,తాండ్రంగి సాయి, కరణం సురేష్, యాదగిరి శీను, ఎం సాయి, ఏఐటీయూసీ నాయకులు పోలా భాస్కరరావు, గేదెల నాగేశ్వరరావు, కే జగన్, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కళావేదిక ప్రారంభం

విశాలాంధ్ర - కలిదిండి: సాంస్కృతిక కళా వేదికను ఎమ్మెల్యే దూలం. నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆది వారం మండలంలోని కోరు కొల్లు గ్రామంలో శ్రీవల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానము నందు నూతనంగా నిర్మించిన సాంస్కృతిక కళావేదికను ప్రారంభించి, శిలాఫలమును ఆవిష్కరించారు. తొలుత స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు ఉప సర్పంచ్ చెన్నం శెట్టి. నాగరాజు, సిహెచ్. సోమేశ్వరరావు సిహెచ్. కృష్ణ, తలారి. వీరులు, మట్ల పూడి. రాంబాబు, ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు టీడీపీ, జనసేన కూటమికే

ఎమ్మెల్యే నిమ్మల

విశాలాంధ్ర - పాలకొల్లు: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు టిడిపి,జనసేన కూటమి అధికారంలోకి ఎప్పుడు వస్తుందా అని ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. ఆయన కార్యాలయంలో పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి జనసేన కూటమి భవిష్యత్ కార్యక్రమం వంద శాతం పూర్తిచేసిన బూత్ కమిటీ కన్వీనర్లను ఆయన అభినందించి సత్కరించారు. ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ పాలన ఎప్పుడు పోతుందా మా కష్టాలు ఎప్పుడు తీరుతాయని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటికి వెళుతుంటే ప్రజలు మహిళలు పేదల నుంచి స్పందన కనిపిస్తుంది అన్నారు. టిడిపి జనసేన కూటమి అధికారంలోకి వస్తే భవిష్యత్తు గ్యారంటీ గా ఒక ఇంట్లో 18 సంవత్సరాలు నిండిన మహిళలకు ఏడాదికి రూ 18వేలు చొప్పున, చదువుకునే పిల్లలు ఎంతమంది ఉన్నా ఏడాదికి రూ 15వేలు, నిరుద్యోగులకు ఉద్యోగవకాశం, వచ్చేవరకు నెలకు రూ 3వేలు, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి అమలు జరుగుతాయని ఇలా ఐదేళ్లపాటు ఎంత లబ్ధి చేకూరుతుందోనని ఎదురు చూస్తున్నారన్నారు. ఆరిమిల్లి శ్రీనివాస్,చిట్టూరి సీత రామాంజనేయులు, మల్లంపల్లి పకీర్ బాబు,పాలపర్తి మాధవరావు, అశోక్ ధర్మవరపు, చింత సత్తిబాబు, శ్రీనివాస్ నారిన, రామకృష్ణ గుంటూరు, వివి సత్య నారాయణమూర్తి, తానంకి వెంకట కృష్ణారావు, మోక్ష గణపతి, చల్లా నరేంద్ర,లను ఎమ్మెల్యే రామానాయుడు శాలువా కప్పి సత్కరించి అభినందించారు.

సకాలంలో రిటర్న్స్ సమర్పించండి

- జీఎస్టీ సహాయ కమిషనర్ జగదీష్ బాబు

విశాలాంధ్ర -భీమవరం: డీలర్లు సకాలంలో రిటర్న్స్ సమర్పించి దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలని జి.ఎస్.టి. సహాయ కమీషనర్ జగదీష్ బాబు అన్నారు. క్లాత్ మర్చంట్ అసోసియేషన్ భవనంలో ఎ.ఎస్.ఎం.టి-10పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిటర్న్స్ దాఖలు చేసేటప్పుడు సందేహాలుంటే తమను సంప్రదించాలని, సరి అయిన విదంగా రిటర్న్స్ దాఖలు చేయకపోతే తిరస్కరించబడతాయని, పెనాల్టీ పడుతుందని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఎ.ఎస్.ఎం.టి-10పై పలువురు సేల్స్ టాక్స్ ప్రాక్టీషనర్స్ అడిగిన సందేహాలను అధికారులు, సీనియర్ ప్రాక్టీషనర్స్ నివృత్తి చేశారు. కార్య క్రమంలో అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ రవికుమార్, ఎపిటిసిపిఏ రాష్ట్రనాయకులు వి.ఎస్.ఎన్.రాజు, కె.వి.కోటేశ్వరరావు, ఏలూరు, రాజమండ్రి, ఒంగోలు సర్కిల్స్ నుండి విచ్చేసిన నాయకులు, స్థానిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

షేక్ సాబ్జి ఆశయాలు కొనసాగిస్తాం

సంతాప సభలో వక్తలు

విశాలాంధ్ర ఏలూరు: ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని, వారి ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సంతాప సభలో వక్తలు పిలుపునిచ్చారు. గత రెండు రోజుల క్రితం కారు ప్రమాదంలో మృతి చెందిన షేక్ సాబ్జి భౌతికకాయానికి ఆదివారం జిల్లా పరిషత్తు గ్రౌండ్‌లో సందర్శనార్థం ఉంచారు. అనంతరం యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సంతాప సభ ఏలూరు జిల్లా గౌరవాధ్యక్షులు శ్యాంబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సంతాప సభలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ తన ఉద్యోగ జీవితం ప్రారంభం నుండి ఇప్పటివరకు నిరంతరం అభ్యుదయ ఉద్యమాల తోటే తన జీవితాన్ని గడిపారని, చివరి క్షణంలో కూడా అంగన్వాడి ఉద్యమానికి మద్దతు ప్రకటిస్తూ వెళ్లి కారు ప్రమాదంలో మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. కె ఎస్ లక్ష్మణరావు, పిడిఎఫ్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎస్ ప్రసాద్, బి గోపి మూర్తి, ఉదయం జిల్లా పరిషత్తు గ్రౌండ్లో జరిగిన సంతాప కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పి, మాజీ ఎమ్మెల్సీ వి.బాలసుబ్రమణ్యం, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏలూరు జిల్లా ఆర్డీవో ఖాజావలి స్థానిక పోలీసు ఉన్నతాధికారులు రెవెన్యూ అధికారులు, నియోజకవర్గ ఎమ్మెల్యే నాని దెందులూరు ఎమ్మెల్యే కే అబ్బయ్య చౌదరి, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఎపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ మంజుల సీనియర్ నాయకులు పాండురంగ వరప్రసాద్ హెడ్ మాస్టర్ సంఘం నాయకులు శ్రీనివాసరావు సుధీర్ కుమార్ తో పాటు జిల్లాలో ఉన్న అన్ని స్థాయి అధికారులు ఉద్యోగులు ఉపాధ్యాయులు ఎన్జీవో సంఘ నాయకులు అందరూ హాజరు అయ్యారు.

సాబ్జి మృతి కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

విశాలాంధ్రచ ఏలూరు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అకాల మరణం కార్మిక, ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్ సంతాపం వ్యక్తం చేశారు. ఆదివారం ఎమ్మెల్సీ షేక్ సాబ్జి భౌతిక కాయానికి ప్రభాకర్ నివాళులర్పించారు. యుటిఎఫ్ నాయకుడిగా, ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా వారి హక్కుల కోసం చివరి నిమిషం వరకు పనిచేస్తారని కొనియాడారు. ఉద్యోగ, కార్మిక హక్కుల కోసం పాలకవర్గాలతో రాజీలేని పోరాటం చేశారని కొనియాడారు.ఆఖరి క్షణం వరకు ఉద్యమ బాటలో పయనిస్తూ మృతి చెందడం బాధాకరం అన్నారు.సాబ్జి భౌతిక కాయానికి నివాళులర్పించిన వారిలో సిపిఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్, సాయన బాలు ఉన్నారు.

నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర ఏలూరు: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక కోట దిబ్బ సర్వీస్ రిజర్వాయర్ ఒకటి వద్ద ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో జాతీయ పెన్షనర్స్‌డేని జరిపారు. బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 1982 సంవత్సరంలో జస్టిస్ చంద్ర చూడ్ తదితరుల సమక్షంలో పెన్షన్ విధానం దేశంలో అమల్లోకి వచ్చిందని బండి వెంకటేశ్వరరావు మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఏ అప్పలరాజు తెలిపారు. ముందుగా ప్రపంచంలో దేశంలోను పెన్షన్ సాధించిన మహనీయుల చిత్రపటాలకు నాయకులు పూలదండలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు బి నారాయణరావు, పివి రమణ, డి వెంకటేశ్వరరావు, పెద్దిరాజు,కే లోమీ, సిహెచ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి

విశ్రాంత జడ్జి అడబాల లక్ష్మి

విశాలాంధ్ర ఏలూరు: చట్టసభలలో మహిళా ప్రాతినిధ్యం పెరగాలని విశ్రాంత జడ్జి అడబాల లక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనం నందు ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా ఆధ్వ ర్యంలో మహిళలు, మహిళా కార్మికుల చట్టాలు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అడబాల లక్ష్మి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం అని, రాజ్యాంగంలో మహిళలకు సంబంధించిన హక్కులు, భద్రత, సమానత్వం, సాధన కోసం మహిళలు పోరాటాలు చేయాలన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభల ద్వారానే చట్టాలు రూపొందుతాయన్నారు. చట్టాల అమలు బాధ్యత కార్య నిర్వాహక వ్యవస్థదే అన్నారు. చట్టాల అమలు సక్రమంగా అమలు జరగనప్పుడు కోర్టు ద్వారా పరిష్కరించుకునే విధంగా మహిళలు పోరాడాలన్నారు. ఈ అవగాహన సదస్సులో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల, కార్యదర్శి మన్నవ యామిని, సహాయ కార్యదర్శి గొర్లి స్వాతి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు కొండేటి బేబి, కార్యనిర్వాహక కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

వెండి నాగబంధం త్రిశూలం వితరణ

విశాలాంధ్ర - కలిదిండి: శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మహోత్సవాల సందర్భంగా దాతలు వెండి నాగబంధం, వెండి త్రిశూలం ను అంద జేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి శింగన పల్లి. శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం మండలంలోని పెదలంక గ్రామంలో వేంచేసియున్న శ్రీ పార్వతీ సమేత శ్రీనాగేశ్వరరావు స్వామి వారి 68వ వార్షిక మహోత్సవాలు ఈనెల 17 నుంచి 26 వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్దలంక గ్రామ సర్పంచ్ మోకా. రామకృష్ణ, లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు ఆర్థిక సహకారంతో రూ లక్ష లు విలువగల వెండి నాగబంధం, భాస్కరరావుపేట గ్రామానికి చెందిన పోకల. నరసింహారావు కుమారుడు దుర్గా ప్రసాద్, పార్వతీ దంపతులు రూ 80 లు వేలు విలువగల వెండి త్రిశూ లంను శ్రీ నాగేశ్వరరావు స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్తల్లి మండలి సభ్యుల సమ క్షంలో స్వామివారికి అందజేసినట్లు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు.

అంగన్ వాడీ సమస్యలు పరిష్కరించండి

సీపీఐ మండల కార్యదర్శి కారం దారయ్య

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం: అంగన్వాడి కార్యకర్తల సమస్యలను పరిష్కరించకుండా వారిని చిన్నచూపు చూడటం సిగ్గుచేటని సిపిఐ మండల కార్యదర్శి కారం దారయ్య అన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని 6 రోజులుగా నిరసన దీక్ష చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలకు ఆదివారం ఆయన సిపిఐ కార్య కర్తలతో సంఘీభావం తెలిపారు. ఆయన మాట్లాడుతూ అంగన్ వాడీల ఆందోళన న్యాయ బద్ధం అని పేర్కొన్నారు. వారు వీరు అనే తేడా లేకుండా అన్ని వర్గాల వారిని జగన్ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని ఆయన మండిపడ్డారు. వెట్టి చాకిరీ చేస్తున్న అంగన్వాడీలను గుర్తించి వారికి రూ.26 వేలు కనీస వేతనం ఇచ్చి రిటైర్మెంట్ బెనిఫిట్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జంగారెడ్డి గూడెం సిపిఐ మండల కార్యదర్శి జేవి రమణ రాజు, బుట్టాయిగూడెం సిపిఐ సహాయ కార్యదర్శి మడకం దుర్గారావు, ఎఐటీయుసి ఆశా వర్కర్ల యూనియన్ మండల కార్యదర్శి కారం కుమారి, కురసం సూర్యచంద్రరావు, కె వీరమ్మ, కె వెంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, RANGA VEDAKUMARI, W/O **Ranga Venkata Subbarao,** Resident of D.No.21-11-24, Rest house Road, Bhimavaram, West godavari,A.P-534201. I have changed my name from **RANGA VEDHA KUMARI** (Old name) To **RANGA VEDAKUMARI** (newname) Hence after all my documents and correspondence will be continue with my new name **RANGA VEDAKUMARI .**

నేడు మెగా ఆరోగ్యశ్రీపై అవగాహన

విశాలాంధ్ర ఏలూరు: ముఖ్యమంత్రి జగన్ వర్చువల్‌గా ప్రారంభించుచున్న మెగా ఆరోగ్యశ్రీ అవగాహన కార్యక్రమంలో బాగంగా నేటి ఉదయం గం.10.30 లకు ఏలూరు కలెక్టరేట్ లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయ కర్త శాఖాధికారి డా. ఐ.రాజీవ్ తెలిపారు. డా.వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ వైద్యఖర్చు రూ.5లక్షల నుంచి 25 లక్షల వరకు వర్తింప చేసే ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఏలూరు పార్లమెంట్ సభ్యులు కోటగిరి శ్రీధర్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

పోడూరులో కాపు కల్యాణ మండపానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

విశాలాంధ్ర - పోడూరు: పోడూరులో నిర్మిస్తున్న కాపు కళ్యాణ మండపానికి ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథ రాజు ఆదివారం శంకుస్థాపన చేశారు. కాపు కల్యాణ మండపం నిర్మాణానికి రూ. 25 లక్షల నిధులను ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మంజూరు చేసినందుకు శ్రీకృష్ణదేవరాయల కాపు సంఘం అధ్యక్షులు, జడ్డు చిన జోగేశ్వరరావు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు. ఎంపీపీ సబ్బితి సుమంగళి, సర్పంచ్ ఎస్ సువర్ణరాజు, వైస్ ఎంపీపీ ఐ సీతారామరాజు, వైసీపీ నాయకులు చేకూరి సూరిబాబు, పోడూరి సాయి, ఆర్ శివాజి రాజు, కాపు సంఘం సభ్యులు రాయుడు నాగరాజు, ఉగ్గిరాల కాశయ్య, రేకపల్లి నాగరాజు , బ్రహ్మం కోలా సత్యనారాయణ, రాట్నాల నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పొట్టేళ్ల బండితో జీవనం

విశాలాంధ్ర - పెంటపాడు : గుర్రపు బండ్లుచూశాం, ఎడ్ల బండ్లు చూశాం, కానీ గొర్రె పొట్టేలు బండి తక్కువమంది చూసి ఉంటారు. ఆదివారం పెంట పాడు గ్రామ శివాలయం దగ్గరలో 75 సం''లు కలిగిన వృద్ధుడు గొర్రె పొట్టేలు బండిని తోలుకు రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఈ విషయమై ఆ వృద్ధున్ని వివరాలు కోరగా అతనిది కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం,వీరవల్లి గ్రామం,అతని పేరు అమృతపల్లి బాపూజీ,అతనికి భార్య ఇద్దరు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారని వారికి వివాహాలు చేసి పంపించానని, సంసార బాధ్యతల రీత్యా పిల్లలు ఎవరి కుటుంబాన్ని వారు పోషించుకునే క్రమంలో నేను నా భార్య ఒంటరిగా ఉండడంతో, బ్రతుకుతెరువు కష్టతరం కావడంతో, పొట్టేలు బండి మీద జీవనం సాగిస్తున్నామని తెలిపారన్నారు. ఏ ప్రాంతంలో తిరునాళ్లు జరిగిన అక్కడకు నా పొట్టేలు బండితో వెళ్తానని, ప్రస్తుతం అత్తిలి లో జరిగే సుబ్రహ్మణ్య షష్టి తిరునాళ్లకు వెళ్తున్నానని,ఆ షష్టికి వచ్చే వారి సందర్శనార్థం పొట్టేలు బండిని పెడతానని,జనాలు బండి పైకి ఎక్కి ఫోటోలు దిగుతారని,అలా ఫోటో దిగిన వారి వద్ద నుండి టికెట్ ధర రూ.20లు తీసుకుంటానని,ఈ టికెట్ ద్వారా వచ్చే డబ్బులతో నా కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలిపాడు. ఈ వయసులో కూడా ఆత్మాభిమానంతో పిల్లలపై ఆధారపడకుండా సుదూర ప్రాంతాలకు తిరుగుతూ,తన పని తాను చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకోవడం ఈనాటి యువతకు సవాల్ విసిరినట్టే నని గ్రామస్తులు వ్యాఖ్యానిస్తున్నారు.

ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణం

విశాలాంధ్ర, వీరవాసరం: మండలంలోని రాయకుదురులో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానం శివాలయంకు ఉప ఆలయం అయిన శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కళ్యాణం ఆలయ చైర్మన్ కాయల నానిబాబు, అనంత ఈశ్వర లక్ష్మీతాయారు దంపతులచే ఆలయ అర్చకులు శంకరమంచి రఘురాం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం విశేష ద్రవ్యాలతో ఘనంగా అభిషేకాలు చేసి నూతన వస్త్రాలు అలంకరించి పెండ్లి కుమారుని చేశారు. స్వామి, అమ్మవార్లను పలువురు భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కళ్యాణం సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో భక్తులకు ఎటువంటి అవాంతరాలు తలెత్తకుండా ఆలయ చైర్మన్ ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

సాబ్జి మృతి తీరని లోటు

విశాలాంధ్ర, వీరవాసరం: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అవిశ్రాంత పోరాటం చేసిన ఎంఎల్సీ షేక్ సాబ్జి మృతి తీరని లోటని యూటీఎఫ్ నాయకులు అన్నారు. ఉపాధ్యాయ ఉద్యమ నేత, ఎంఎల్సీ షేక్ సాబ్జి సంతాప సభను స్థానిక యూటీఎఫ్ భవనంలో ఆదివారం నిర్వహించారు. సాబ్జి చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. సాబ్జీతో ఉన్న అనుబంధాన్ని ఉపాధ్యాయులు బాధాతప్త హృదయంతో వ్యక్తపరిచారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సిహెచ్.కుమార్ బాబ్జీ, ప్రధాన కార్యదర్శి ఎం ఎం ఎస్ సిహెచ్.శ్రీనివాస్, మాజీ ఎంపిపి జుత్తిగ నరసింహమూర్తి, జీవివి. రామానుజరావు, డి.పుల్లారావు, ఎన్.ప్రసాద్ బాబు, పి.సాయిబాబా,ఎ.గోవిందరాజులు, గుబ్బల శ్రీలక్ష్మి, కె.రామకృష్ణ, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్తు

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు 113వ బూత్,ఆచవరం 138 వ బూత్,వింజరం వ బూత్ లలో మండల టిడిపి అధ్యక్షులు పెన్మెత్స త్రినాథ్ రాజు,క్లస్టర్ -5 పోలవరపు లక్ష్మీరాణి,ఆగోళ్లు భలే స్వామి ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భముగా నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ పర్యవేక్షణలో 2024 లో తెలుగుదేశం పార్టీ- జనసేన పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరే పథకాలు బాబు ష్యూరిటీ -భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మహిళలకు భవిష్యత్తుకు గ్యారెంటీ - ఇది బాబు గ్యారెంటీ హామీ పత్రాలను అందించారు. మాజీ జడ్పీటీసీ బొమ్మన బోయిన విజయలక్ష్మి,ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు వీరమల్లునరసింహారావు,వీరాబత్తిన సుధ,మండల టిడిపి ప్రధాన కార్యదర్శి పి.రాధకృష్ణ,వింజరం గ్రామ టిడిపి అధ్యక్షులు పెడసనగంటి మల్లేశ్వరరావు,బొద్దుల భాస్కరరావు,ఆకునూరి సంగీతరావు,అచవరం మాజీ వైస్ సర్పంచ్ జంగం వెంకటరాజు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

విశాలాంధ్ర-టి నరసాపురం: అంగన్వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని జనసేన మండల అధ్యక్షుడు అడపా నాగరాజు డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు అంగన్వాడీ కార్యకర్తలు చేస్తున్న సమ్మెకు ఆదివారం ఆయన సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ లకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా చేయాలని, ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని, ప్రీస్కూల్స్ బలోపేతం చేయాలని, హెల్పర్ల ప్రమోషన్లో నిబంధనలు పాటించి ప్రమోషన్ వయస్సు 50 సంవత్స రాలు పెంచాలని, సర్వీసు లో వుండి చని పోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం భీమా ఇవ్వాలని, వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలని,గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని, లబ్ధిదారులకు నాణ్యమైన సరుకులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్యాహ్నపు చిన పెంటా రావు, తోట సాయి, ఆళ్ళ బాలాజీ, దాసరి పుల్లా రావు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి లేదు

మాజీ ఎమ్మెల్యే చిన్నం రామకోటయ్య

విశాలాంధ్ర చాట్రాయి: 5 లక్షలఎత్తిపోతలపై ఎకరాలకు సాగునీరు అందించే చింతలపూడి ఎత్తిపోతల పథకం పై స్థానిక శాసనసభ్యులకు శ్రద్ధ ఏదని నూజివీడు మాజీ శాసనసభ్యులు చిన్నం రామకోటయ్య ప్రశ్నించారు. ఆదివారం సాయంత్రం చాట్రాయి గ్రామంలోని తన నివాసంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం కార్యక్రమాన్ని ప్రారంభించారని దానిని చంద్రబాబు కాలంలో మరింత పెంచి ఫేజ్ టూ పేరుతో భూములు సేకరించి కాలువలు తవ్వారని ఆ తర్వాత ముఖ్యమంత్రిగా వచ్చిన జగన్ కాలంలో పథకంలో ఒక తట్ట మట్టి కూడా తీయలేదన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి నూజివీడు వచ్చిన సందర్భంగా లక్షలాది మందితో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభిస్తామని మాట్లాడారని గుర్తు చేశారు. వివిధ పత్రికలలో పతాక శీర్షికతో వార్తా కథనాలు వచ్చాయని పత్రికలను చూపించారు. ముఖ్య మంత్రి నూజివీడు వచ్చి వెళ్లి నెల రోజులు దాటినా దాని ఊసేత్తడం లేదన్నారు. మంత్రి పని ఒత్తిడిలో మరిచిపోతే స్థానికంగా ఉన్న నాయకులు గ్రామాల్లో ఉన్న నాయకులు ముఖ్యమంత్రి కి గుర్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎవరు గుర్తు చేసిన దాఖలాలు లేవన్నారు. అందుకే తాము జగనన్నకు గుర్తు చేస్తామని కార్యక్రమాన్ని ప్రారంభించి ఈనెల 21వ తేదీన సూరంపాలెం నుంచి చీపురుగూడెం వరకు కాలవపై ప్రత్యేకమైన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక రైతులు ప్రజలు కార్యక్రమానికి మద్దతు నివాళి అన్నారు. ప్రభుత్వం వెంటనే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపు ప్రభుత్వం చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తే తాను ఎమ్మెల్యేగా పోటీ చేయడం మానేస్తానన్నారు. తాను ఎంఎల్ఏ గా పోటీ చేయాలనుకునేది ప్రజా సమస్యలను చట్టసభలో ప్రస్తావించడానికే అన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభించనప్పుడు రానున్న ఎన్నికల్లో ఓటు అడిగే నైతిక హక్కు వారికి లేదని నీ ఓటు కోసం వచ్చే వారిని ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తయ్యే వరకు ప్రణాళికాబద్ధమైన కార్యక్రమాలు చేస్తూ ప్రజలకుఅండగా నిలుస్తానన్నారు. కార్యక్రమంలో చాట్రాయి మాజీ సర్పంచ్ కే జోషి, చిన్నంపేట మాజీ సర్పంచ్ కునికేరి నాగ మల్లేశ్వరరావు, చీపురుగూడెం మాజీ ఎంపీటీసీ మేకల చందు ,చిన్నంపేట మాజీ ఎంపీటీసీ కలపాల రమేష్, నరసింహారావు పాలెం మాజీ ఎంపీటీసీ సుబ్బారెడ్డి, వివిధ గ్రామాల రామకోటయ్య అభిమానులు రామకోటయ్యకు తీన్మార్ దరువులతో స్వాగతం పలికారు.

పాస్టర్లు ఇశ్రాయేలు,సాల్మన్ రాజులకు సన్మానం

విశాలాంధ్ర పెంటపాడు: మండలం చింతపల్లి గ్రామంలో చింతపల్లి క్రిస్టియన్ యూత్ వారి ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిపారు. ముఖ్య ప్రసంగీకులుగా డబ్ల్యు.సి.ఎమ్.కిరణ్ పాల్(గుడివాడ) క్రిస్మస్ సందేశాన్ని ఇవ్వగా,గాయకుడు చిన్ని సవరపు క్రిస్మస్ పాటలతో విశ్వాసులను ఉత్సాహపరిచారు. సురగాల ఇశ్రాయేలు(ఆర్.సి.యం ఉపదేశి)మల్లిపూడి సాల్మన్ రాజు(జెకర్యా ప్రార్థన మందిరం)లను,సి సి ఎస్ సభ్యులు చదలవాడ కిరణ్(బ్లెస్సింగ్ ప్రేయర్ మినిస్ట్రీ), తిపరాళ్ల మురళి(పరిశుద్ధ ప్రార్థన సహవాసం), పెద్దలు బైపే రామకృష్ణ, గాది కోదండం, తాతపూడి రవిలు, పూలమాలలు వేసి,శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పాస్టర్ ఇశ్రాయేలు, సాల్మన్ రాజులు, మాట్లాడుతూ క్రీస్తు జననం ద్వారా ప్రపంచ మానవాళికి రక్షణ లభించిందని, జనులందరూ రక్షింపబడాలని యేసు సాధారణ మానవులైన మరియు గర్భాన మనిషి రూపంలో జన్మించి,దేవునిగా,చనిపోయిన వారిని లేపాడని, గుడ్డివారికి చూపునిచ్చాడని, మూగవారిని మాట్లాడించాడని, ఎన్నో అద్భుత కార్యాలు చేసి, మన పాప విమోచన కొరకు, ఆఖరికి శిలువలో తన ప్రాణాన్ని ఇచ్చాడని గుర్తు చేశారు. ఈ వేడుకలో చింతపల్లి విశ్వాసులు పాల్గొన్నారు.

173 లబ్ధిదారులకు పట్టాల పంపిణీ

విశాలాంధ్ర, ఆచంట: కరుగోరు మిల్లిగ్రామంలో శనివారం ఓ టి ఎస్ లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ కార్యక్రమంజరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు పాల్గొని సుమారు 173 మంది లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇళ్లు నిర్మించుకున్న వారందరికీ ఆ ఇంటిపై హక్కు కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ వన్ టైం సెటిల్మెంట్ విధానం ప్రవేశపెట్టారని పేర్కొన్నారు.

జేసీఐ పట్టణ అధ్యక్షునిగా పేరిచర్ల

విశాలాంధ్ర -భీమవరం: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషల్ (జేసీఐ) భీమవరం పట్టణ అధ్యక్షులుగా పేరిచర్ల కృష్ణంరాజు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. అంకాల ఆర్ట్స్ అకాడమీలో జరిగిన జేసీఐ సమావేశంలో ఆదివారం నూతన కార్య వర్గాన్ని ఎన్నుకున్నారు. జెసిఐ అధ్యక్షులు కృష్ణంరాజు మాట్లాడుతూ లీడర్ షిప్ ఆర్గనైజేషన్ అనేది ఎంతో ముఖ్యమని, సేవాకార్యక్రమాలు చేయడానికి ఎన్నో ఆర్గనైజేషన్లున్నాయని, మనిషి ఎదగడానికి ఆర్గనైజేషన్లు తక్కువగానే ఉంటాయన్నారు. నేటి యువత కమ్యునికేషన్ సిల్స్ ను పెంపొందించు కోవాలని, మన సిల్స్ తోనే మన భవిష్యత్ కు పునాదన్నారు. జేసిఐ మల్టిపుల్ చైర్ పర్సన్ సిహెచ్ కృష్ణంరాజు, జోన్ ప్రెసిడెంట్ కె.కృష్ణ భాస్కర్ , అడ్మిస్ట్రేటివ్ మెంబర్ జి.మనోహర్, జోన్ వైస్ ప్రెసిడెంట్ బి.వి.మనోజ్ విష్ణు మాట్లాడుతూ భవిష్యత్ లో ఎలా ఎదగాలి అన్నదే లక్ష్యంగా ముందుకు సాగాలని అన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడు కృష్ణంరాజును సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎస్టీఓ జి.సత్యనారయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు నడింపల్లి మహేష్ కుమార్ వర్మ, బోండా రాంబాబు, ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, నడిపల్లి మహేష్, నాచు శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

ఓపీఎస్ అమలు

విశాలాంధ్ర -భీమవరం: ఉద్యోగ, ఉపాధ్యాయులకు మేలు కలిగేలాగ సిపిఎస్ రద్దు చేసి, ఒపిఎస్‌ను అమలు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడం పట్ల ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం ఆదివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో కూడా ముఖ్యమంత్రి జగన్ ఒపిఎస్ ను అమలు చేసి రాబోయే ఎన్నికల్లో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలను మెప్పు పొందాలని అదేవిధంగా ఉద్యోగులకి, ఉపాధ్యాయులకి ఇవ్వవల సిన పిఎఫ్‌లోన్లు, సరెండర్ లీవులు, ఎపిజిఎల్ఐ ఫైనల్ పేమెంట్లు మొదలైనవి ఈ పండుగ రోజుల్లో అయినా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి..నారాయణ మాట్లాడుతూ జులై నెల నుండి రావాల్సిన మధ్యంతర భృతిని చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

అంగన్వాడీల వినూత్న నిరసన...



విశాలాంధ్ర - కొయ్యలగూడెం : కొయ్యలగూడెం మండల కేంద్రంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ,మినీ వర్కర్స్ నిర్వహిస్తున్న సమ్మె అరో రోజుకు చేరుకుంది.ఆరో రోజు నిరసనలో వినూత్నంగా గాంధీ చెప్పిన మాటలు గుర్తుకు తెచ్చుకుని, ఈప్రభుత్వం చేసే అన్యాయం చూడకు సాధించే వరకు సాగు, ఈ ప్రభుత్వం చెప్పే అసత్యాలు నమ్మకు, గెలిచే వరకు పోరాటం ఆపకు, ఆరు రోజులు నుంచి చేస్తున్న, పట్టించుకోని ప్రభుత్వం గురించి మౌనంగానే ప్రశ్నించు అని నినదించరు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్ల బోయిన రాంబాబు మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్‌లో సిబ్బంది, పిల్లలు బరువులు చూసే వాటితో ఉయ్యాలలో ఊగటం. పిల్లలు ఆడుకునే బాలు, బ్యాట్‌తో ప్రభుత్వ సిబ్బంది ఆడటం చూసాం. అంగన్వాడి సెంటర్లను అధికారులు ఆడుకునే గ్రౌండ్‌గా రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిందని. ఈ ప్రభుత్వ విధానాలు పూర్తిగా ఖండిస్తున్నాం. తాళాలు బద్దలు కొట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని క్రిమినల్ కేసులు పెట్టి, శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ అధ్యక్షులు శివ రత్న కుమురి, పి పద్మజ, జె నాగవేణి , అడపా నాగజ్యోతి, సి. హెచ్ సునిత, బొబ్బిలి చిట్టి, కే జ్యోతి, కే మాధవి, పి భాగ్యలక్ష్మి, యమ్ వెంకటలక్ష్మి, యమ్ మంగా,శ్రీదేవి, నుర్జాహన్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం చేరుకున్న శ్రీరాముని అక్షింతల కలశం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : బయ్యనగూడెం గ్రామంలో ఆదివారం అయోధ్యలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరాముని ఆలయ వద్ద నుండి వచ్చిన రాముని అక్షింతలతో ఉన్న కలశం ని గ్రామంలో ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ వద్ద నుండి శ్రీరాముని భక్తులు రామనామ జపంతో మేళ తాళాలతో భారీ ఊరేగింపుగా గ్రామంలో ఉన్న అన్ని దేవాలయాలను సందర్శించి పెద్ద రాముని ఆలయని కి తీసుకు వెళ్లడం జరిగిందని కలశం,అక్షింతలు జనవరి ఒకటో తేదీ వరకు ప్రత్యేక పూజలు అందుకోవడం జరుగుతుందని తపన ఫౌండేషన్ మండల సేవా ప్రతినిధి ఆరేటి ఏసుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిరెడ్డి. కావ్య నాగశ్రీ, ఎర్రవల్లి బాబురావు, కాటంరెడ్డి. సూర్యనారాయణ, తిరుమల శెట్టి. గంగాధరం,గంట. శ్రీను, రమణ,తుమ్మలపల్లి. అన్నవరం, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీసీల సంక్షేమమే టీడీపీ ధ్యేయం

విశాలాంధ్ర - కలిదిండి: బీసీల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ చేయమని రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు. శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని మట్టగుంట గ్రామంలో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమ కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. చేసి తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ బీసీ ఓట్లతో గద్దెనెక్కిన జగన్మోహన్ రెడ్డి బీసీల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని తెలిపారు. 56 .బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఈ నాలుగున్నర ఏళ్లలో ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని అన్నారు. రాబోయే రోజుల్లో బీసీ సామాజిక వర్గం అంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలశెట్టి. ఈశ్వర పరశురాముడు, మోకా. వెంకటరమణ, అంద్రాజు. దుర్గాప్రసాద్, కోపనాతి. వీర్ల వెంకయ్య ,నడకుదిటి. వీరాంజనేయులు, అంద్రాజు. పరమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య నుండి రామ భక్తులకు అక్షింతలు

విశాలాంధ్ర - కరప : శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య రామాలయం నుండి శ్రీరామ భక్తులకు అక్షింతలు, కరపత్రాలు, రామాలయం ఫోటోలు మండల రెవెన్యూ గ్రామాలకు పంపించడం జరిగిందని, ఎన్‌పివి రామారావు, రెవెన్యూ మండల కార్యవాహకులు పలివెల శ్రీధర్ పేర్కొన్నారు. రామారావు మాట్లాడుతూ నడకుదురు దుర్గాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల 23 గ్రామాల నుండి రామ భక్తులు విచ్చేసి కరపత్రాలు, ఫోటోలు, అక్షంతలు, తీసుకు వెళ్లడం జరిగిందన్నారు.

ఆదిత్యలో విజయవంతంగా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ ప్రాంగణంలో కాకినాడ జెఎన్‌టియుకె సెంట్రల్ జోన్ పరిధిలోని కళాశాలల "అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ -2023-2024" పోటీలు విజయవంతంగా ముగిశాయి. అత్యధిక విభాగాలలో ఆదిత్య విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి పలు మెడల్స్ సాధించారు. మెన్ ఉమెన్ మరియు ఓవరాల్ చాంప్‌గా ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల నిలిచింది. బహుమతి ప్రధాన కార్యక్రమంలో ఆదిత్యా విద్యా సంస్థల వైస్ చైర్మన్ డా ఎన్ సతీష్ రెడ్డి, జెఎన్‌టియుకె స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా జి శ్యామ్ కుమార్‌లు చేతుల మీదగా విజేతలకు మెమొంటోలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. డీన్ జేడి వెంకటేష్, ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జివి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణ పరిధిలో అమ్మా న్నమ అపార్ట్మెంట్‌లో ఆదివారం సాయంత్రం బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంను తెదేపా సీనియర్ నాయ కులు బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అపార్ట్మెంట్ వాసులకు చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టిన మినీ-మానిఫెస్టో గురించి బడుగు శ్రీకాంత్ వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మళ్లీ రెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి జనసేనలోకి పలువురు చేరిక

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట పట్టణ పరిధి 9వ వార్డు పెన్షన్ లైన్‌కు చెందిన 60 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన పార్టీ పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జి తుమ్మల బాబు సమక్షంలో ఆదివారం సాయంత్రం జనసేన లోకి చేరారు. పార్టీ నాయకులు సరోజావాసు, జానకిరామారావు, మంచెమ్ సాయిబాబులు ఆధ్వర్యంలో ఈ మేరకు పెన్షన్ లైన్లో జనసేన సభ నిర్వహించారు. జనసేనపార్టీ సిద్ధాంతాలను బాబు ప్రజలకు వివరించారు. అధిక సంఖ్యలో దళితులుపాల్గొని జనసేనకు జేజేలు పలికారు.

పోటీతత్వంతో సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం తాళ్ళరేవులో లయన్స్ ఇంటర్నేషనల్, డిస్ట్రిక్ట్ 316 బి, రీజియన్ 1, జోన్ 3 చైర్మన్ లయన్ బిళ్ళకుర్తి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నా జోన్ పరిధిలో గల తాళ్ళరేవు, తూరంగి, గొల్లపాలెం, వేలంగి లయన్స్ క్లబ్ సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో పోటీపడి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా శ్రీనివాసరెడ్డి క్లాస్మేట్స్ ఆధ్వర్యంలో కూడా డైమండ్స్ గ్రూప్ ద్వారా తోటీ మిత్రులు కుటుంబ సభ్యులకు కూడా సహాయ సహకారాలు అందజేస్తున్నా మన్నారు. తాళ్ళరేవు లయన్స్ క్లబ్ సభ్యులు శ్రీనివాస రెడ్డిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చోడే శ్రీనివాసరావు, నడింపల్లి వినోద్, నున్న దత్తు, సతీష్, ధూళిపూడి బాబి, భగవాన్, కృష్ణమూర్తి, రాయపరాజు, శ్రీధర్, అప్పారావు, కట్టా ఆదినారాయణ, గోపాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

సర్వమానవాళికి మార్గదర్శి క్రీస్తు ఏసు ప్రభువే

విశాలాంధ్ర - పెద్దాపురం : ప్రతీ నెలా ఏజెన్సీ ప్రాంతాల్లో పలు సేవా కార్యక్రమాలతో పాటు, సువార్త దండయాత్ర చేపడుతున్న పెద్దాపురం మండలం తిరుపతి క్రిష్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సిజిఎం) 11వ వార్షికోత్సవం, క్రీస్తు శాంతి ప్రార్ధనా మందిరం సువార్త సంగీత క్రిస్టుస్ వేడుకను ఆదివారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ ట్రస్టీ నంగిన శామ్యూల్ సుదీప్ ఆధ్వర్యంలో స్థానిక చర్చి సమీపంలోపి మైదాన ప్రాంగణంలో తిరుపతి గ్రామ పరిసర, ఏజెన్సీ ప్రాంతాల విశ్వాసులతో క్రిస్మస్ ఆరాధనను అంగరంగ వైభవంగా నిర్వహించారు. శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన జరిగిన క్రిస్మస్ ఆరాధన సభలో కష్ణాజిల్లా పెదలంక ఉజ్జీవ ప్రసంగీకులు, హెలీ టీమ్ డైరెక్టర్, ప్రముఖ దైవజనులు జాన్ మంగాచార్యులు మాట్లాడుతూ సర్వమానవాళిక మార్గదర్శి క్రీస్తు ఏసు ప్రభువేనన్నారు. అటువంటి క్రీస్తు పరిశుద్ధ ఆచరణలో ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని జాన్ మంగాచార్యులు బోధించారు. అనంతరం క్రీస్తు శాంతి ప్రార్థనా మందిరం దైవజనులు, సిజిఎం గౌరవాధ్యక్షులు నంగిన సత్యానందం, శాంతకుమారి దంపతులు, సిజిఎం బృందం వారిచే భారీ క్రిస్మస్ కేక్ను కట్ చేయగా ప్రముఖ అంతర్జాతీయ గాయకులు సునీలు, సుజాత, నజరేష్లు ఆలపించిన క్రైస్తవ భక్తిగీతాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సీజీఎం బృందం ఏర్పాటు చేసిన క్రీస్తు ఏసు జననం పశువుల పాక చూపరులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ వంకా జాన్, జయకుమార్, కిషోర్ కుమార్, జేమ్స్,, బ్లెస్సింగ్, శాంతివర్ధనా విభిన్న ప్రతిభావంతుల పాఠశాల డైరెక్టర్ రాయవరపు వీరబాబు. పాస్టరమ్మలు నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత, విశాల, సుజాత, రాయవరపు సత్య, ఏజెన్సీ సువార్తీకులలతో పాటు సిజిఎం బృందం. అధిక సంఖ్యలో విశ్వాసులు పాల్గొన్నారు.

ఫిజయో థెరపీ సెంటర్ పిల్లల విభాగంను ప్రారంభించిన సత్యానందరావు

విశాలాంధ్ర - రావులపాలెం : డాక్టర్ చింతా మోహన్‌చే రావులపాలెంలో నూతనంగా ఏర్పాటు చేసిన (అడ్వాన్స్ ఫిజియో థెరపీ-రిహబిలిటేషన్) నందు పిల్లల విభాగంను రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల పట్టాభిరామారావు, యల్లమిల్లి జగన్మోహన్, సిద్ధిరెడ్డి శ్రీను, సాధనాల శ్రీను, చిట్టూరి శ్రీను పాల్గొన్నారు.

చిర్ల గెలుపును ఆకాంక్షిస్తూ సోషల్ మీడియా వారియర్స్ పాదయాత్ర

విశాలాంధ్ర - రావులపాలెం : ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మరలా గెలుపొందాలని, 2024లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మరలా విజయకేతనం ఎగురవేయాలని ఆకాంక్షిస్తూ సుమారు 150 మంది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ సోషల్ మీడియా వారియర్స్ రావులపాలెం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గల ఆంజనేయ స్వామి ఆలయం నుండి అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రను డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ పాటి శివకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. రావులపాలెం నుండి మొదలై మందపల్లి, ఏనుగుల మహల్, బొడిపాలెం వంతెన, కొత్తపేట గ్రామం మీదుగా కోర్ట్ రోడ్, వాడపాలెం, వానపల్లి గ్రామాల మీదుగా అయినవిల్లి వరకూ సుమారు 27 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది మార్గ మధ్యంలో చిర్ల జగ్గిరెడ్డి వారిని కలిసి అయినవిల్లి ఆలయంలో శ్రీ విఘ్నేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిర్ల మాట్లాడుతూ తన గెలుపును ఆకాంక్షిస్తూ పాదయాత్ర చేసిన సోషల్ మీడియా విభాగం సభ్యులందరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియచేశారు.

వృద్ధులకు గంగరాజు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - కరప : మానవసేవయే మాధవ సేవ అని తలచి ప్రతి సంవత్సరం తను సంపాదించిన ఆదాయం నుండి పేదలకు సేవ చేయాలనే సదుద్దేశంతో కరప గ్రామానికి చెందిన రెడ్డి వీరభద్రరావు కుమారుడు రెడ్డి గంగరాజు ఆదివారం వందమంది వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. కిరణ్ కుమార్, మయూర్ జైన్ గుప్తా సహాయ సహకారాలు తీసుకుని రెడ్డి గంగరాజు దుప్పట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, రెడ్డి రాముడు రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సిబ్బంది పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు దుర్మార్గమైన చర్య

విశాలాంధ్ర - కిర్లంపూడి : అంగన్వాడీల వర్కర్ల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి అవలంభించడం మంచిది కాదని, జనసేన పార్టీ జగ్గంపేట నియోజక వర్గం ఇంచార్జ్ పాతం శెట్టి సూర్యచంద్ర అన్నారు. మండల కేంద్రమైన కిర్లంపూడిలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి సిబ్బంది చేస్తున్న సమ్మె కార్యక్రమానికి జనసేన పార్టీ తరఫున తమ పూర్తి మద్దతును తెలియజేశారు. సూర్యచంద్ర మాట్లాడుతూ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీ సిబ్బంది చేస్తున్న సమ్మె దృష్టిలో పెట్టుకుని యూనియన్ నాయకులతో సంప్రదింపులు జరిపి అంగన్వాడి సిబ్బందికి న్యాయం చేయవలసింది పోయి, ప్రభుత్వం దుర్మార్గంగా, సచివాల యం సిబ్బంది, వాలంటరీ వ్యవస్థతో అంగన్వాడి సెంటర్ల తాళాలను బద్దలు కొట్టించి సెంటర్లను స్వాధీనం చేసుకోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆయన వెంట మండల జనసేన పార్టీ అధ్యక్షుడు ఉలిసి అయిరాజు, గోకేడ రాజా పలువురు జనసైనికులు, సిఐటియు నాయకులు సిహెచ్ రత్నం, తెలగరెడ్డి జీవా మాట్లాడుతూ అంగన్వాడి సిబ్బంది న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోవడమే కాకుండా, చిన్నారులకు న్యాణ్యమైన పౌష్టికాహారాన్ని సరఫరా చేయడంలేదని ఆరోపించారు.